Vol/సంపుటి: 1 | No./సంచిక: 312 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 10 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

వికలాంగులకు మరో వెయ్యి

మంచిర్యాల సభలో సీఎం కేసీఆర్ ప్రకటన

నాడు సింగరేణిని నాశనం చేసిన కాంగ్రెస్.. నేడు బీజేపీ ఏకంగా తాళం వేసేందుకు సిద్ధం

మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ ప్రారంభం

మంచిర్యాల వేదికగా సీఎం కేసీఆర్ వరాల జల్లు

సింగరేణి కార్మికులకు రూ.700 కోట్ల దసరా బోనస్

మంచిర్యాల జూన్ 9(యదార్థవాది) రాష్ట్రంలోని వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. తెలంగాణలోని వికలాంగులకు ఆసరా పెన్షన్లు పెంచుతున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. పెంచిన పెన్షన్లు వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తాయని కేసీఆర్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభలో కేసీఆర్ మాట్లాడారు. మొత్తం తెలంగాణ సమాజం బాగుండాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. ముసలమ్మలు, ముసలి తాతలు ఆసరా పెన్షన్లతో బ్రహ్మాండంగా ఉన్నారు. వికలాంగులకు రూ. 3,116 పెన్షన్ ఇస్తున్నాం. ఇవాళ మంచిదినం. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో వికలాంగుల పెన్షన్ కూడా పెంచబోతున్నాం. మరో వెయ్యి రూపాయాలు పెంచుతున్నాం. మంచిర్యాల గడ్డ నుంచి తెలంగాణ ఈశాన్య ప్రాంతం నుంచి ప్రకటించాలని నేను సప్పెన్షన్‌లో పెట్టాను. వచ్చే నెల నుంచి రూ. 4,116 పెన్షన్ అందుతుందని కేసీఆర్ అన్నారు. అందరి సంక్షేమాన్ని, మంచిని చూసుకుంటున్నాం అని కేసీఆర్ తెలిపారు. అలాగే సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వచ్చే దసరా బోనస్‌ను ఇప్పుడే ప్రకటించారు. వచ్చే దసరాకు సింగరేణి కార్మికులకు రూ. 700 కోట్ల బోనస్ ఇస్తామని ప్రకటించారు. సంక్షేమంలో బాగున్నాం. వ్యవసాయంలో బాగున్నాం అని కేసీఆర్ తెలిపారు. సింగరేణి సోదరులు కూడా చాలా మంది ఈ సభలో ఉంటారు. సింగరేణి 134 ఏండ్ల చరిత్ర ఉంది. వాస్తవానికి అది మనకు సొంత ఆస్తి. నిజాం కాలంలో ప్రారంభమైంది. వేలాది మందికి అన్నం పెట్టింది. కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణిని సర్వనాశనం చేసింది. కేంద్రం నుంచి అప్పులు తీసుకొచ్చింది. అప్పు తిరిగి చెల్లించక, మన సొంతదైన కంపెనీని కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా కింద అమ్మేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ విధంగా సింగరేణిని పూర్తిగా నాశనం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. 2014 కంటే ముందు కార్మికులకు ఇచ్చే బోనస్ 18 శాతం మాత్రమే అని కేసీఆర్ గుర్తు చేశారు. అంటే కేవలం రూ. 50 నుంచి 60 కోట్లు మాత్రమే కార్మికులకు పంచేది. తెలంగాణ మిగతా 2లో..

ధరణి పోర్టల్‌ను బరాబర్ రద్దు చేస్తం

కేసీఆర్‌కు దమ్ముంటే అక్రమాలపై చర్చకు రావాలి

సెప్టెంబర్ 17న మేనిఫెస్టో విడుదల

డబుల్ ఇంజన్ అంటే అదాని, ప్రధాని

యూత్ కాంగ్రెస్ సమావేశంలో రేవంత్ విమర్శ

హైదరాబాద్ జూన్9 (యదార్థవాది) కర్ణాటక తరహాలో ముందే మేనిఫెస్టో విడుదల చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇప్పటికే యూత్, రైతు, నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించింది. త్వరలో మరిన్ని డిక్లరేషన్స్ ప్రకటించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవం అయిన సెప్టెంబర్ 17వ తేదీన మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో రేవంత్ మాట్లాడుతూ త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం మీరంతా కష్టపడాలి. తెలంగాణలో కేసీఆర్‌ను ఓడిరచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పార్టీ, ప్రజల కోసం పోరాడే వారికే భవిష్యత్ ఉంటుందని నాయకుడిగా మారేందుకు యూత్ కాంగ్రెస్ ఓ వేదిక అని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మాణిక్ రావ్ ఠాక్రేనే దీనికి ఉదాహరణ అని చెప్పారు. వన్ నేషన్ వన్ పార్టీ అనేది బీజేపీ రహస్య అజెండా అన్నారు. బీజేపీ కుట్రలను చేదించి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాల్సి మిగతా 2లో..

12 నుంచి ఇంటర్ సెప్లిమెంటరీ

వెబ్‌సైట్‌లో హాల్‌టిక్కెట్లు



హైదరాబాద్,జూన్9(యదార్థవాది) ఈ నెల 12వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీ డియట్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు నేరుగా ఈ వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్స్ డౌన్ లోడ్ మిగతా 2లో..

2 లో..

కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తున్న కేసీఆర్

బండి సంజయ్ మండిపాటు

ప్రియురాలిని చంపిన పూజారి

- హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం
- పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తేవడంతో దారుణం
- హత్య చేసి మ్యాన్ హోల్ లో పూడ్చిన పూజారి
- పోలీసుల విచారణలో వెలుగు చూసిన నిజాలు

2 లో..

ఆరోగ్యశ్రీలో ఆల్టాస్రౌండ్ టిఫా స్కానింగ్ సేవలు

గుంటూరులో ప్రారంభించిన మంత్రి విడుదల రజని

గుంటూరు జూన్ 9(యదార్థవాది) ఆరోగ్యశ్రీ పరిధిలోకి ఆల్టాస్రౌండ్, టిఫా స్కానింగ్ సేవలు కూడా ఇకపై పూర్తిగా ఉచితంగా అందించనున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆల్టాస్రౌండ్, టిఫా స్కానింగ్ సేవల్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల్లో గర్భిణులకు ఆల్టాస్రౌండ్, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందించబోతున్నామని మంత్రి విడదల రజిని అన్నారు. గర్భిణులకు ఎంతో ముఖ్యమైన ఆల్టాస్రౌండ్, టిఫా స్కానింగ్ లను కూడా ఆరోగ్యశ్రీలోకి తీసుకొస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న దన్నారు. ఆ సేవలను లాంఛనంగా శుక్రవారం మంత్రి ప్రారంభించారు. మంత్రి విడదల రజిని ఆరోగ్యశ్రీ అమలవుతున్న గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ ముస్తఫా, గుంటూరు మిగతా 2లో..

లోక్‌సభ ఎన్నికలకు ఈసీ సన్నాహాలు

తొలి దశలో భాగంగా మాక్ పోల్స్ ప్రారంభం

2 లో..

అమరావతిలోనే రాజధాని

- తిట్టడం తప్ప మంత్రులకు మరో పని లేదు
- అసమర్థ నేతలకు మంత్రి పదువులు
- టిడిపి భేటీలో చంద్రబాబు వెల్లడి

వైసిపి పాలనలో అక్రమ మైనింగ్ చేసేవాడు మైనింగ్ శాఖ మంత్రి అని, సొంతూరులో పిల్ల కాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అని అన్నారు. నియోజకవర్గంలో పది ఇళ్లు కట్టలేని వాడు హౌసింగ్ మంత్రి, పెట్టుబడులు గురించి అడిగితే కోడిగుడ్డు గురించి చెప్పేవాడు పరిశ్రమల మంత్రి అని ఆరోపించారు. జగన్ కు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని యాగాలు చేసే వ్యక్తి దేవాదాయ శాఖ మంత్రి అన్నారు. రైతుబజార్లను తాకట్టు పెట్టేవాడు ఆర్థిక శాఖ మంత్రి, పిల్లల జీవితాలు నాశనం చేసేవాడు విద్యామంత్రి అని మండిపడ్డ చంద్రబాబు

2 లో..

తెలిపారు. ఏపీ ఎన్నో నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శుభ్రవారం కలిశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు కాంట్రిబ్యూషన్ లేని ఫించను ఇవ్వాలని సీపీఎస్ కోరామని వెల్లడించారు. దీనిపై సీఎం సుందరిస్తు కాంట్రిబ్యూషన్ లేని విధానం భార మయ్యిందని వారు చెప్పారన్నారు.జీపీఎస్‌లో ఉద్యోగికి సమ్మ జరిగినా ప్రభుత్వానికి భారత్ ఉ సీఎం తెలిపారని అన్నారు. ఉద్యోగ సంఘాల నేతల్లో ఏపీ ఉద్యోగ బకాస అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, శివారెడ్డి, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

మొదటిపేజీ తరువాయి..
చేసుకోవచ్చు, అయితే వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లతో విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు పస్తే, వారిని తప్పకుండా అనుమతించాలని బోర్డు అధికారులు టీఫ్ సూపరింటెండెంట్లకు అదేశాలు జారీ చేశారు. హాల్ టికెట్లపై ఆయా కాలేజీల ప్రిన్సిపల్స్ సంతకాలు తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. ఆయా కాలేజీల ప్రిన్సిపల్స్ కూడా తమ లాగిన్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందజేయొచ్చు.

లోక్‌సభ ఎన్నికలకు ఇసి సన్నాహాలు

న్యూఢిల్లీ జూన్ 9 (యుద్ధవాణి) 2024 లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా వినియోగించనున్న ఈవిఎం, వీవీ ప్యాట్ మెషిన్ల తొలి దశ చెకింగ్ పక్రియను మొదలెట్టారని అధికార వర్గాలు తెలిపాయి. తొలి దశ చెక్ పక్రియలో భాగంగా 'మాక్ పోల్స్' నిర్వహిస్తారని వారు తెలిపారు. దశల వారీగా ఈ తొలి దశ చెక్ పక్రియను దేశవ్యాప్తంగా చేపడతారు. కేర్ళలోని చాండ్‌నాడ్ లోక్‌సభ నియోజకవర్గాన్ని ఈ మాక్ పోల్ జరుగుతున్నట్లు అధికారి తెలిపారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోవటంతో ఈ స్థానం ప్రస్తుతం ఖాళీగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ కూడా ఈ తొలి దశ చెక్ చేపట్టనున్నారు. ప్రస్తుతం వాయనాడ్, ఫెణి, చంద్రపూర్, ఖాజీపూర్, అంబాల లోక్‌సభ సీట్లు ఖాళీగా ఉన్నాయి.మిలి దశ చెకింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, పేపర్ ట్రయల్ మెషిన్లను రెండు ప్రభుత్వ సంస్థలైన బిఈఎల్, ఈసిఐఎల్ చెక్ చేస్తాయి. పారయన మెషిన్లను రిపేర్ కోసం తయారీ దారు వద్దకు పంపుతారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే మెషిన్లను చెక్ చేయడానికి మాక్ పోల్ నిర్వహిస్తారు.

ప్రియురాలిని చంపిన పూజారి

హైదరాబాద్ జూన్ 9 (యుద్ధవాణి) హైదరాబాద్‌లో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. ఓ యువతిని పూజారి చంపేసి మ్యాన్‌హోల్‌లో పడేశాడు. తర్వాత ఏమీ తెలియనట్లు ఇంట్లో కూర్చొని ఫోన్ చేసి ఫిర్యాదు ఇచ్చాడు. సరూర్ నగర్ ప్రాంతానికి చెందిన వెంకటసాయి సూర్యకృష్ణ వృత్తి రీత్యా పూజారి. పెళ్లయి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయినా వేరే మహిళతో ఏర్పడిన వివాహేతర సంబంధం రెండున్నర సంవత్సరాల క్రితం చిచ్చు పెట్టింది. వెంకటసాయికి అప్పుర అనే యువతి పరిచయం ఏర్పడింది. పరుగుకు మించి మోకాలిపై ఉన్నట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకోవాలని అమె ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు పిల్లలు ఉన్న వెంకటసాయి అమెను వదలింపు కోవడానికి చాలా ప్రయత్నాలు చేశాడు. కానీ అమె పెళ్లి చేసుకోవాల్సిందే అని పట్టు బట్టింది. చివరకు ఒత్తిడి ఎక్కువయ్యేసరికి అమెను హతమార్చాడు. మూడు రోజుల క్రితం అప్పరను కారులో శంషాబాద్ సుల్తాన్ పల్లికి తీసుకెళ్లాడు. అక్కడ ఎవరూ లేని ప్రాంతంలో అమె బందరాయితో కొట్టి చంపేశాడు. తర్వాత డెడ్‌బాడీని సరిలో కట్టి తీసుకొచ్చాడు. సరూర్‌నగర్‌లోని ఓ మ్యాన్‌హోల్‌లో పడేశాడు. తర్వాత రోజు ఏమీ ఎరగనట్లు తన మేనకోడలు అప్పర కనిపించడం లేదంటూ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన మేనకోడలు ఫ్రెండ్‌తో భద్రాచలం వెళ్లిందుకు పైసే చేసినట్లు తెలిపాడు. మూడో కోణం కాసే స్వయంగా శంషాబాద్ అండర్ పాస్ దగ్గర డ్రాప్ చేసినట్లు కంప్లెంట్‌లో చెప్పాడు. అయితే అదే రోజు అమెను కారులో తీసుకెళ్లి మళ్లుమండు ఇచ్చి హత్యచేసినట్లు తెలుస్తోంది. కేసును నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించారు. దీంతో వెంకటసాయి దురాగతం వెలుగులోకి వచ్చింది. వెంటనే అతన్ని అరెస్టు చేసి విచారిస్తే అసలు గట్టుంతా చెప్పుకొచ్చాడు. నిందితుడు వెంకటసాయికృష్ణ మ్యాన్‌హోల్‌లో అమె డెడ్‌బాడీ వేయడమే కాకుండా దాన్ని కాంక్రీట్‌తో కప్పేశాడు. దాన్ని ఉప్పుడు కేసీపీ సాయంతో వెలికి తీస్తున్నారు. దీనిపై అప్పర తల్లి మీడియాతో మాట్లాడుతూ తన కూతురిని హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలన్నారు. సాయికృష్ణ ఇంత హీనానికి ఒడిగాడతాడని తాము అనుకోలేదన్నారు. తన కూతురుని ప్లాన్‌తోనే హత్య చేశాడన్నారు. తన కూతురు రోజూ గుడికి వెళ్లేదని, అక్కడే సాయికృష్ణతో అమెకు పరిచయం ఏర్పడిందన్నారు. సాయికృష్ణ కూడా తరచూ తమ ఇంటికి వచ్చేవాడని కానీ తాము ఇలా చేస్తాడని ఊహించలేదని అప్పర తల్లి తెలిపారు.

కాంగ్రెస్ ను బలోపేతం చేస్తున్న కేసీఆర్

ఖమ్మం జూన్ 9 (యుద్ధవాణి) ఐదు నెలల్లో తెలంగాణలో ఇంటింటి పాలన పోయిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ నెల 15న ఖమ్మంలో జరిగే అమిత్ షా సభ విజయవంతం చేసేందుకు బండి సంజయ్ కార్యకర్తలతో శుక్రవారం ఖమ్మంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.ఖమ్మం ఎవరికీ అద్దా కాదన్నారు.బీజేపీకే అద్దా అని ఆయన చెప్పారు. ఖమ్మంలో బీజేపీ లేదని అవమానిస్తున్నారన్నారు. ఖమ్మంలో బీజేపీ బలం చూపాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టులు,వీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా ఆయన మీడియాచారు.ఆకీలు పెట్టి కాంగ్రెస్ ను లేపేందుకు ప్రయత్నిస్తున్నా కూడా కాంగ్రెస్ లేవదు లేదని ఆయన ఎద్దేవా చేశారు.కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించినా గాంధీ భవన్ తప్ప విజయోత్సవాలు నిర్వహించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు.దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు లేరన్నారు.అవిడ్ పోతోనే కాదు, మెదిళ్లో కూడ నభ పెదతామని బండి సంజయ్ చెప్పారు.సరోల్లో బీజేపీ ఓటిస్తామని జనం చెబుతున్నారన్నారు.ఈ సర్వే రిపోర్టులో కేసీఆర్ కు భయం మొదలైందని బండి సంజయ్ చెప్పారు.ఈ సమావేశంలో మాజీమంత్రి విజయరామారావు,మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, ఎం.వీరభద్రావు,కొండేటి శ్రీధర్, కుంజా సత్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గజ్జల ప్రేమేందర్ రెడ్డి, దుగ్గల ప్రవీన్ కుమార్ తోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు గట్టా సత్యనారాయణ, కోసేరు దిన్ని, బొల్ల భాగ్యారెడ్డి, రామచంద్రారెడ్డి, రావు పద్మ, కంకకాల శ్రీధర్ రెడ్డి, అధికార ప్రతినిధులు రాకేశ్ రెడ్డి, పాల్గాయి రవసింగ్ పాటు రాష్ట్ర నాయకులు గీతామూర్తి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కడగంచి రమేశ్ విద్యా సాగర్ రెడ్డి ఉపుల శారద తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ ప్రారంభం

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేసిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ శిలాపలకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కేసీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని కేసీఆర్ స్వీకరించారు. రూ.1,748 కోట్లతో చెన్నూర్, బల్లార్షా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు, రూ.510 కోట్లతో మెడికల్ కాలేజీ, రూ.500 కోట్లతో మందమర్రి దగ్గర నిర్మాణం చేయనున్న ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు, గోదావరిపై రూ.164 కోట్లతో నిర్మించే మంచిర్యాల అంతర్గాం బ్రిడ్జికి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ వెంకటేశ్ నేత, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న, రేఖా నాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఆఫీసు ప్రారంభోత్సవానికి ముందు ఆ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆఫీసులోపలికి వెళ్లి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ వెంకటేశ్ నేత, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దివాకర్ రావు, జోగు రామన్న, రేఖా నాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌ను బరాబర్ రద్దు చేస్తం

మొదటిపేజీ తరువాయి..
ఉందన్నారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన అభివృద్ధి, 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్‌కు రేవంత్ సవాల్ చేసారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. అగ్నవాయకులు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు ఉంటాయి. కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి. దీనికి అవసరమైన కార్యాచరణపై యాత్ కాంగ్రెస్‌కు దిశా నిర్దేశం చేశామన్నారు. మేనిఫెస్టో అంశ్నం చేయడం వల్ల గతంలో ఇబ్బంది పడినట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వంటకు మద్దతు ధరతో పాటు బోనస్, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, రైతుబందు సహాయం పెంపు, చేయూతనే అమ్యాయంకి ఎంక్రికల్ బైక్, గిరుద్యోగ భృతి మొదలగు అంశాలు పొందుపరచనున్నట్లుకాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తానని వ్యవసాయాధీనంలోకి తీసుకొని వస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. తన భూమి వివరాలు కోసం చాలా రోజుల నుంచి రంగారెడ్డి కలెక్టర్ దగ్గరకి తిరుగుతున్నారని రేవంత్ అన్నారు. గడీల పాలన పునరుద్ధరించేందుకే కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారని రేవంత్ విమర్శించారు. భూస్వాములను తరిమి కొట్టడానికే వ్యవసాయ సంక్షోభం వచ్చిందని, ధరణిలో పోర్టల్ ప్రభుత్వం చేతిలో లేదని, దానిలు చేతిలోకి పోయిందని అన్నారు. ధరణి లేకపోతే రైతులందరి రాదనడం బురకత్యమ పనని మండిపడ్డారు. ధరణి మోసాల వల్ల కేసీఆర్ కుటుంబం చర్లపల్లి జైలుకి వెళ్లందన్నారు. చర్లపల్లి జైలులో కేసీఆర్ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తామన్నారు.బావ బామర్దులు కేటీఆర్, హరీష్ రావు వస్తే బహిరంగంగా చర్చిద్దామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలోనైనా చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రెండు వేల రూపాయలకు రెండు ఫుట్ బాటిల్స్ కూడా రావడం లేదన్నారు. తండ్రి కొడుకులు నిష్ప్రతిక్షిన కోతులా ఎగురుతున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబంలో ప్రజలను దోచుకోవడం స్పష్టం చేశారు. సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపంపై ఒక్కొక్కరికి ఐదు నుంచి పదిరూపాయలు వసూలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్‌ను,ఓరేంద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్, నేతలు దీనిని సవాలగా తీసుకోవాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం మీరంతా కష్టపడాలి. పోరాడే వారికే భవిష్యత్ ఉంటుంది. రాజకీయ భవిష్యత్తుకి యూత్ కాంగ్రెస్ ఒక మంచి వేదిక. నాయకుడిగా మారడానికి యూత్ కాంగ్రెస్ ఒక వేదిక. 1200 మంది విద్యార్థి, యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ ఏర్పడిరది. డబుల్ ఇంజన్ అంటే ఆదాని, ప్రధాని. దేశాన్ని దోచుకోవడమే ఈ డబుల్ ఇంజన్ పనని, బీజేపీ కుట్రలను ఛేదించి దేశంలో కాంగ్రెస్ తెండా ఎగిరేయాలని రేవంత్ పిలుపునిచ్చారు.

ఆరోగ్యశ్రీలో ఆల్ట్రాసౌండ్ టిఫా స్కానింగ్ సేవలు

మొదటిపేజీ తరువాయి..
వెస్ట్ ఎమ్మెల్యే మధ్యాధి గిరి, జీడీసీసీబీ వైస్ చర్మన్ రాంరెడ్డి సీతాదామంజనేయులు, కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు 3,257కు పెంచారని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా 2022'23 సంవత్సరంలో ఏకంగా రూ.3,400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామన్నారు. ఏదో ఒక రోజు ఆ రేకం మొత్తం ఆరోగ్య ఆసరా పథకాన్ని అమలు చేయరం భావమున్నారు. ఈ పథకం ప్రారంభ క్రమంలో నాటి నుంచి ఇప్పటివరకు 17,54,000 మందికి పైగా ఆర్థిక ఆసరా అమలు చేశామన్నారు. అందుకోసం రూ.1075 కోట్లు ఇబ్బందిచామన్నారు. చంద్రబాబు నాయుడుకు మంచి చేదానికే ఆలోచన ఏనాడూ లేదుగత దీడిపి ప్రభుత్వంలో పేదరను ఆదుకోవేందుకు ఎలాంటి చొరవ చూపలేదని మంత్రి విమర్శించారు. చంద్రబాబునాయుడు పాలనలో పేద రోగుల కోసం ఎలాంటి పథకాలు తీసుకురాలేదని, మంచి చేయాలనే ఆలోచనే లేని వ్యక్తి ప్రజలకు ఏం మేలు చేస్తారని మంత్రి ప్రశ్నించారు. మహిళల కష్టాలు చంద్రబాబునాయుడుకు తెలియని మండిపడ్డారు. స్టానిక ఎమ్మెల్సీ ముస్తఫా అభ్యర్థన మేరకు క్రీటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు కృష్ణ చేస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేలు ముస్తఫా, మధ్యాధి గిరి మాట్లాడుతూ పేద రోగులను ఆదుకునేందుకు ఆరోగ్యశ్రీ ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. తూర్పు ఎమ్మెల్సీ ముస్తఫా గుంటూరు జీజీహెచ్ లో క్రిటికల్ కేర్ యూనిట్ కోసం విజ్ఞప్తి చేశారు. కలెక్టర్, కమిషనర్ కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశ్రీ సీఈవో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతిలోనే రాజధాని

అమరావతి,జూన్9 (యుద్ధవాణి) ఉదయం లేచింది మొదలు తనను ఓట్లదమ్ము మంత్రులకు పెద్దపని పీపీ మంత్రులపై టీడీపీ అధినేత చంద్రబాబు సెట్టిర్తు వేశారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వింగ్ ఐ టీడీపీ నమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టో వివరాలను సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించింది ఐ'టీడీపీ నే అని ప్రశంసించారు. టీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తానని, ప్రస్తుత పరిస్థితుల్లో వీటిలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అధ్యయనం చేసి ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు. మంత్రులకు తనను ప్రతిరోజూ ఉత్తిపని పని అని. మంత్రులకు ఓ వైసీపీ ఆఫీస్ నుంచి ఓ నోట్ వస్తుందని ఆ నోట్ లో ఉన్నది ఉన్నట్లుగా చదివేస్తారని చెప్పారు. అనంతరం మంత్రులపై తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ మైనింగ్ చేసేవాడు మైనింగ్ శాఖ మంత్రి అని, సొంతూరులో పిల్ల కాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అని అన్నారు. సివిాజకవర్గంలో పది ఇళ్లు కట్టలేని వాడు హౌసింగ్ మంత్రి, పెట్టుబడులు గురించి అడిగితే కోడిగుడ్డు గురించి చెప్పేవాడు పరిశ్రమల మంత్రి అని ఆరోపించారు. జగన్ కు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని యాగాలు చేసే వ్యక్తి దేవాదాయ శాఖ మంత్రి అన్నారు. రైతుబజార్లను తాకట్లు పెట్టేవాడు ఆర్థిక శాఖ మంత్రి, పిల్లల జీవితాలు నాశనం చేసేవాడు విద్యామంత్రి అని చంద్రబాబు మండిపడ్డారు. మేసిస్టోలో ఉన్న అంశాలను ఉన్నవి ఉన్నట్లుగా అమలు చేస్తానన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నామని చంద్రబాబు తెలిపారు. ఏదారికి మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, నెలకు రూ. 1500 వంటి పథకాలతో మహిళలకు లబ్ధి చేకూరుస్తామని స్పష్టం చేశారు. ఆడబిడ్డల జీవితాల్లో వెలుగు తేవాలనేదే తన లక్ష్యమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని గతంలో చెప్పి, అమలు చేశామని, మళ్లీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన చేపడతామన్నారు. పేదల ధనకుబుగా మారడం ఖ్యం లేని వాళ్లే 'ఘర్ టు ఘర్ స్క్రీంను వ్యతిరేకిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు చేసే ప్రచారం ఎంత ముఖ్యమో సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం కూడా అంతే ముఖ్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి ఎక్కడికీ పోదని, తొమ్మిది నెలల తర్వాత మళ్లీ నిర్మాణ పనులు పరుగులు పెట్టిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు ధీటుగా మరో నగరాన్ని కట్టాలని సంకల్పించామన్నారు. అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలోనే 29 వేల మంది రైతులు భూమి లిచ్చారని, టీడీపీ వచ్చాక అమరావతిలో పనులు పరుగులు పెట్టిస్తామని ప్రకటించారు. ఆడబిడ్డల జీవితాల్లో తేవాలనేదే తన లక్ష్యమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని గతంలో చెప్పి, అమలు చేశామని, మళ్లీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన చేపడతామన్నారు. పేదల ధనకుబుగా మారడం ఖ్యం లేని వాళ్లే 'ఘర్ టు ఘర్ స్క్రీంను వ్యతిరేకిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు చేసే ప్రచారం ఎంత ముఖ్యమో సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం కూడా అంతే ముఖ్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

వీరశైవ సమాజం నూతన కార్యవర్గం

అభినందించిన ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి

తాండూరు జూన్ 9 (యుద్ధవాణి) తాండూరులోని వీరశైవ సమాజం అభివృద్ధి కోసం మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఎప్పుడు ఉంటాయని గతంలో కూడా అందించామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వీరశైవ సమాజం నూతన అధ్యక్షులు ఆర్.బస్వరాజ్, గౌరవాధ్యక్షులు వాలి శాంతు కుమార్, ప్రధాన కార్యదర్శి లింగదల రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరులోని వీరశైవ సమాజం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించడం జరిగిందని గుర్తుచేశారు. సమాజం కళ్యాణ మండపనకు సహకారం అందించినట్లు తెలిపారు. ఇక ముందు పాపెంగ్ కాంప్లెక్స్ తో పాటు సమాజం కు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు అబ్బల్ రహీమ్, దీసీసీబీ జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వర్ల శ్రీనివాస్, నాయకులు మునీర్, సమాజం ఉపాధ్యక్షులు నడి భద్రప్ప, సహాయ కార్యదర్శి అబులం సంపత్ కుమార్, కోశాధికారి వాలి నాగమణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

వార్డు కౌన్సిలరు లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్

పహాడీషరీఫ్ జూన్ 9 (యుద్ధవాణి) కాంచీ, బస్తీలలో నెలకొన్న సమస్యలను వెంట వెంటనే పరిష్కరిస్తు న్నట్లు 18.19 వార్డు కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ తెలిపారు. క్షీనింగ్ పనులను పర్యవేక్షించిన వారు మాట్లాడుతూ

త్రీరామ కాలనీ ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుండని తెలుసుకొని క్షీనింగ్ మిషన్ ఏర్పాటు చేయించి మ్యాన్ హోళ్ళను క్షీనింగ్ చేయించామన్నారు.తమ వార్డులో ఎక్కడ ఏ సమస్య ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు ఓఐవిన్ అధ్యక్షుడు మారుతి పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షలకు ఎలక్ట్రానిక్ వస్తువులుపై తెవొద్దు

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థుల వెంట ఎలక్ట్రానిక్ వస్తువులు ఘజ్ లను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరాదని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ పోలీస్ ఆఫ్ కమిషనర్ శ్వేతా తో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో పాల్గొనే అధికారులు పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పరీక్ష నిర్వహణ పై తగు ఆదేశాలు జాతి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ ఆదివారం గ్రూప్ 1 పరీక్ష జరగనుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా టీఎస్ పిఎస్సి నిబంధనలకు అనుగుణంగా పరీక్షను నిర్వహించాలని సిద్దిపేట పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలలో 7786 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని ప్రతి ఒక్క అభ్యర్థి ప్రశాంతంగా పరీక్ష రాసేలా పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పటు చేయాలని అభ్యర్థుల జాబితాను రేపే సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాలకు వెళ్లి సరిచూసుకోవాలని తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, అభ్యర్థులను ఉదయం 8 గంటల నుండి పరీక్ష కేంద్రాల్లోకి పూర్తిగా తనిఖీ చేసి అనుమతించాలని 10:15 నిమిషాలకు పరీక్ష కేంద్రం గేట్లను మూసివేసి పరీక్ష కేంద్రంలోకి ఎవరిని అనుమతించరాదని పోలీస్ అధికారులకు సూచించారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానీ అభ్యర్థులు మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలను వెంట తీసుకొని హాల్ టికెట్ పై సెల్ఫ్ అటిస్ట్రేషన్ గుర్తింపు కార్డుతో వస్తే పరీక్ష రాసేందుకు అనుమతించాలని అన్నారు. విజువల్లి హ్యాండ్ క్యాప్డ్ అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు స్క్రైబులను ఏర్పాటు చేసి 50 నిమిషాలు అదనంగా సమయం కేటాయించాలని అన్నారు. పరీక్ష జరిగే రోజు ఇబ్బంది కలగకుండా పరీక్ష పూర్తి అయ్యేవరకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, ఆన్ని రూట్ల నుండి సమయానికి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను, బస్టాండ్ వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, పరీక్షా నిబంధనలను తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్ష రాసేందుకు ఓఎంఆర్ షీట్ ఒకటి మాత్రమే ఇస్తారు కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా వారి హాల్ టికెట్ వివరాలను పూరించాలని సూచించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి పరీక్ష కేంద్రంలో ముగ్గురు లేదా నలుగురు మహిళ పోలీస్ సిబ్బందిని నియమించుకొని పరీక్షను రాసే పురుషులు, మహిళా అభ్యర్థులను వేరువేరుగా చెకింగ్ చేసే పరీక్ష కేంద్రంలోకి పంపించాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు, షూస్ లను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని అన్నారు. సమావేశంలో అడిషనల్ డిసిపి మహేందర్, ఏసీపీలు, సిఐలు, ప్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, లైసెనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ ఏవో, టీఎస్పీఎస్సి ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

కరువుకు వీడ్కోలు..చెరువులకు జల సిరులు: మంత్రి తన్నీరు



హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి: కరువు కు వీడ్కోలు పలికి చెరువులను జలసిరులతో నింపిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. నబ్బండ వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎనలేని విధంగా పాటుపడిందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మంత్రి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసినా కేసులు వేయించిన ప్రభుత్వం ఎక్కడా తగ్గకుండా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసిందని హుస్నాబాద్ కరువును శాశ్వతంగా పార ద్రోలిందని త్వరలో సీఎం కేసీఆర్ గారి చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్ నియోజకవర్గానికి అంకితం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 103 కోట్ల కల్యాణ లక్ష్మి, 695 కోట్ల ఆసరా పెన్షన్స్ 810 కోట్ల రైతుబంధు, 60 కోట్ల రైతు బీమా అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ లబ్ధిదారులకు.. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈరోజు 15 కోట్ల రూపాయలు విలువగల చెక్కులు పంపిణీ చేశారు, రెండవ విడత గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టారు, గౌరవెల్లి ముంపు ఎస్టై బాధితులు 185 మందికి 8 లక్షల చొప్పున 14 కోట్ల 80 లక్షల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి బిపీఎల్) నిర్వహిస్తున్నారు. గత 25 రోజులుగా హెూరాహెూరీ పోరుతో సాగిన చంద్రగిరి బిపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎట్టకేలకు ఫైనల్స్ కు చేరుకుంది. మండల స్థాయి ఫైనల్ మ్యాచ్ లో భాగంగా శుక్రవారం ఉదయం ఎర్రవారి పాళెం మండలం నుంచి బోడేవాండ్లపల్లికి చెందిన పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టు, చెరుకువారి పల్లి నుంచి బబ్లూస్ ఎలవెన్స్ జట్టుల మధ్య రసవత్తరమైన పోటీ జరిగింది. టాస్ గెలచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టు 15 ఓవర్లకు 129 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ ఎంచుకున్న బబ్లూస్ ఎలవెన్స్ జట్టు ప్రారంభం నుంచే పేలవంగా ఆట ఆడటంతో 75 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. ఈ పోటీలో అత్యుత్తమ పరుగులు సాధించిన మహేంద్ర బెస్ట్ బ్యాట్స్ మెన్ గా, ఎం.వెంకటేష్ బెస్ట్ బౌలర్ గా, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వెంకటేశ్వర సాధించారు. రామచంద్రాపురం మండల స్థాయి ఫైనల్స్ మ్యాచ్ లో సీకే పల్లి పంచాయతీ జట్టు, సి.రామాపురం ఎలెవన్స్ జట్టు ల మధ్య తీవ్ర పోటీ జరిగింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన సి.రామాపురం ఎలెవన్స్ జట్టు 15 ఓవర్లకు ఎలవెన్స్ జట్టుకు తుదా వీసీ హరిక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ రెడ్డి, తుదా వీసీ హరికృష్ణ చేతులు మీదుగా బ్రోఫీతో పాటు లక్ష రూపాయలు నగదు బహుమతి అందించారు. అలాగే రన్నర్స్ గా నిలిచిన చెరుకువారిపల్లి బబ్లూస్ ఎలవెన్స్ జట్టుకు రూ.75వేలు, 3వ స్థానంలో నిలిచిన నెరబైలు-2 జట్టుకు రూ.50వేలు, 4వ స్థానంలోని నెరబైలు -1 జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతులను అందించారు. మొదటి బహుమతిగా సికేపల్లి పంచాయతీ జట్టుకు బ్రోఫీతో పాటు ఒక లక్ష రూపాయలు, రన్నర్స్ గా నిలిచిన సి.రామాపురం ఎలెవన్స్ జట్టు కు బ్రోఫీ రూ.50 వేలు 3వ స్థానంలో కొత్త వేపకుప్పంకు చెందిన వీపీకే ఎలెవన్స్ జట్టుకు రూ.50 వేలు, 4వ స్థానంలో నిలిచిన నడవలూరు ఎలెవన్స్ జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతులు అందజేశారు.

గొట్టెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కులాంతర వివాహ ప్రోత్సాహకం 2.50లక్షలు

దమ్మపేట, జూన్ 9 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తెలంగాణ సంక్షేమ సంబరాలలో దమ్మపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయానికి మహిళలు వందలాదిగా తరలివచ్చారు. గొర్రెల పంపిణీ షాధి ముభరక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు బీసీ లోన్లు,ఆసరా పెన్షన్లు పంపిణి ఉండటంతో మహిళలు భారీగా తరలివచ్చారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ సంబురాలలో భాగంగా మాట్లాడిన పలు శాఖల అధికారులు ఆయ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు, అనంతరం అశ్వారావుపేట శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ మొదటి విడతలో 3711ల మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయగా రెండో విడతలో1480 గొర్రెల యూనిట్లు పంపిణీకి ఏర్పాట్లు చేయనున్నట్టు ఆయన తెలిపారు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు,సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలి అని కోరారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు,ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, స్థానిక తాసిల్దార్ స్వామి, పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు, పలు శాఖల ప్రభుత్వాలు భారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

పెద్దపెల్లి, జూన్ 9 (యదార్థవాది) : స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై రమేష్, ప్రభుత్వ పాఠశాలలోనే ఆత్మక విద్య అందిస్తున్నా మనీ తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కాల్వ శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎర్రా రమేష్ కోరారు. శుక్రవారం ఆయన కాల్వ శ్రీరాములు మండల కేంద్రంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల విద్యార్థనీ విద్యార్థులతో కలసి ప్రొఫెసర్ జయశంకర్ బడి పాట కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ కరపత్రాలతో ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి పథకం కింద లక్షలాది రూపాయతో సకల సౌకర్యాలు కల్పించామని రంగులు వేయించి పాఠశాలలను అందంగా ఆకర్షణీయంగా తయారు చేశామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునీలతో నాన్న ఏమైనా శాస్త్రీయ విద్యను పిల్లలకు ఉన్నామంటూ ఆయన చెప్పారు. బైలింగ్ బాల్ మెదడ్ లో పిల్లలకు పాఠ్య పుస్తకాలు పాఠ్య పుస్తకాలు రుచి సుచికరమైన మధ్యాహ్న భోజనం రాగు జావా ఉచితంగా అందిస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులు వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ప్రభుత్వా అడ్రస్ చాలా పాఠశాలల్లో చేర్పించి ఉచితంగా నాణ్యమైన విద్యను పొందాలని రమేష్ కోరారు టీచర్లు ప్రజాప్రతినిధులు తమ పిల్లల్ని ప్రభుత్వాసుపెట్ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీరాంపూర ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కే వెంకటేష్ సిహెచ్ రమేష్ కే సత్య ప్రకాష్ రావు జ్యోత్స్న ఈ కిషన్ అండ్ స్వప్న రాణి షబానా సిహెచ్ ఎన్ఎస్ బి.రాజమౌళి రవికుమార్ కె.వెంకటస్వామి బి.పురుషోత్తం ఈ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కీచక ప్రిన్సిపాల్ బసిరెడ్డి అరెస్ట్

విజయవాడ, జూన్ 9 (యదార్థవాది): నర్సింగ్ విద్యార్థినిని బలవంతంగా పలు మార్లు అత్యాచారం చేసిన ప్రిన్సిపాల్ అరెస్ట్ చేశామని డిసిపి డాక్టర్ రజిత తెలిపారు. ఈ మేరకు విజయవాడ, కొత్తపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుత అబ్లూరి సీతారామ రాజు జిల్లా, యటపాక మండలం, రాఘవాపురం గ్రామానికి చెందిన యువతి విజయవాడ అంబపురం ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల నర్సింగ్ కోర్సు చదివినా, ఆ సమయంలో సదరు కళాశాల ప్రిన్సిపాల్ అయిన బసిరెడ్డి, రవీందర్ రెడ్డి ఈమెతో అనేక సార్లు అసభ్యకరంగా ప్రవర్తించినట్టు అదేవిధంగా సరిఫికేట్ లను ఇవ్వను అని బయపెట్టి, బలవంతం చేసి పలుమార్లు శారీరకంగా కలిసినట్లు, మూడు సార్లు గర్భ నిరోధక మాత్రలతో గర్భస్రావం చేయించినట్లు విచారణలో తేలిందని ఆమె పేర్కొన్నారు. ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి రవీందర్ రెడ్డి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని సదరు యువతి టూటౌన్ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదుపై టూటౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టూటౌన్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం వారి సిబ్బందితో సదరు ఘటన పై విచారించి నిందితుడైన ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి రవీందర్ రెడ్డిని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏసిపి హనుమంతరావు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ టీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

గౌతమ్ నగర్, జూన్ 9 (యదార్థవాది) మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని గౌతమ్ నగర్ లోని ఉత్తమ్ నగర్ లో రాయల్ టీ టైం సెంటర్‌ను మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, సంధ్యారాణి, రాహుల్, వైష్ణవి,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సంక్షేమ సంబరాలు

మల్కాజిగిరి, జూన్ 9(యదార్థవాది) : దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో డిసీ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లికాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీలోన్ లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీలను ఆయన అందజేశారు. ఆసరా పెన్షన్ లబ్ధిదారులు, దళిత బంధు లబ్ధిదారులు, ఎల్లో సి ద్వారా బ్రీట్మెంట్ తీసుకున్న, వారు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాము యాదవ్, మీనా ఉపేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,అల్వాల్ డిసి నాగమణి, డిఆర్డిఏ యాదయ్య, బీసీ లోన్ అధికారి పాండు, బసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి స్వాతి, పిఓ మల్లికార్జున్ ,నాయకులు అధికార ప్రతినిధి జి.ఎన్.వి.సతీష్ కుమార్, సర్కిల్ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, బాబు, సత్యనారాయణ, సంతోష్ రాందాస్, సూరి, సత్తయ్య, బాలకృష్ణ గుప్తా, ఫరీద్, మందభాస్కర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం కార్యాలయంలో సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధీరావత్ హోర్ల నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్ జాయింట్ సెక్రటరీలు సంజీవ్ నాయక్, సోహ్లు నాయక్, ఉపేందర్ నాయక్ ట్రెసరేర్ లింగ నాయక్ సంఘము పెద్దలు బాషా నాయక్, రాంజి నాయక్, నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

-మేడిపల్లి, జూన్ 9 (యదార్థవాది)

గొడ కులస్తులకు అందని సాయం

పెద్దపల్లి, జూన్ 9(యదార్థవాది): గౌడ కుల వృత్తిని పరిగణలో నికి తీసుకొనందుకు విస్ముత నిరసనపెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను బలోపేతం చేయడానికి అందగా ఉంటున్నామని చెబుతూ గౌడ కులస్తులు నిత్యం చేసే తమ వృత్తిని పరిగణలో నికి తీసుకోకుండా కించ పరిచినందుకు నిరసనగా గౌడ కులస్తులు శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వినూత్న రూపంలో నిరసన పత్రాలను చూపిస్తూ మేము అంటే అంత చులకన అను నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు.

పన్నుల ప్రయోజనాలపై అవగాహన

వరంగల్, జూన్ 9 (యదార్థవాది) వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సి ఎ రాయబారపు హరికృష్ణ అధ్యక్షతన శుక్రవారం ఇన్కమ్ టాక్స్ చారిటబుల్ ఇన్స్టిట్యూషన్ పై అవగహన సదస్సు హంటర్ రోడ్ లోని ఐ సి ఏ ఐ వరంగల్ బ్రాంచ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా సిఎ కె.వి.ఆర్ సుబ్బారావు హైద రాబాద్ నుండి విచ్చేసి ఇన్కమ్ టాక్స్ చారిటబుల్ ఇన్స్టిట్యూశన్ లో వచ్చిన మార్పుల గురించి క్లు ప్తంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపు విధానములో నూత న విధానాలను అనుసరిస్తున్నదని దీనిలో భాగంగానే స్వచ్ఛంద సంస్థ లు చారిటబుల్ ట్రస్టులు వంటి సామాజిక సేవల పేరుతో పన్నులు కట్టే విధానాన్ని రూపుమారుస్తూ ప్రభు త్వ ఆదాయానికి గండి పడే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పా ల్పడుతున్న పలు స్వచ్ఛంద సంస్థ లు, చారిటబుల్ ట్రస్టులు కోట్లు వెన కేసుకుని కార్యక్రమాలకు స్వస్తి పలి కే విధంగా కొత్త చట్టాలను రూపొం దించి ప్రభుత్వానికి ఆదాయం పెరిగే మార్గాలు అనుసరిస్తుందని తెలిపా రు.మాన్యుఫ్యాక్చరింగ్ కో-ఆపరే టివ్ సొసైటీలకు 15 (అదనంగా 10 సెస్) లేదా ఏప్రిల్ 1, 2023 తర్వాత, మార్చి 31, 202న లేదా అంతకు ముందు ఉత్పత్తిని ప్రారంభించి, నిర్దేశిత ప్రో త్సాహకాలు లేదా తగ్గింపులు అం దుబాటులో లేవు. ఇంకా ఒక వస్తు వు లేదా వస్తువు తయారీకి లేదా ఉ త్పత్తికి యాదృచ్ఛికంగా రాని ఆదా యంపై 2 పన్ను విధించబడుతుంది సెక్షన్ 115883 చొప్పించబడాలని ప్రతిపాదించబడింది, ఇది ఆన్‌లైన్ గేమింగ్ నుండి ఏదైనా గెలుపొంది నప్పుడు 30శాతం పన్ను రేటును అం దిస్తుంది.సెక్షన్ 115 బి ఏ ఈ ప్రకారం ప్రత్యామ్నాయ పన్ను విధానాన్ని ఎంచుకునే సహకార సంఘాలకు ప్రత్యామ్నాయ కనీస పన్ను ఏ ఎం టి క్రెడిట్ నిబంధ నలు వర్తించవు.ప్రతిపాదిత సవరణ లు డబ్బూ ఆర్ టి. తగ్గింపులు ఏప్రిల్ 1,2023న లేదా ఆ తర్వాత జారీ చేయబడిన జీవిత బీమా పాల సీల నుండి వచ్చే రసీదులు చెల్లించి న ప్రీమియం రూ. రూ.దాటితే ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయంగా పరిగణించ బడుతుంది. ఇచ్చిన సం వత్సరంలో 5,00,000. బీమా చే యబడిన వ్యక్తి మరణించిన సంద ర్భంలో రసీదుల మినహాయింపు మారదు. సెక్షన్ 10AA కింద మినహా యింపు పొందడానికి మదింపుదారు తప్పనిసరిగా ఆదాయ రిటర్న్‌ను స మర్పించాలి లేదాసెక్షన్ 139(1) కింద పేర్కొన్న గడువు తేదీకి ముందు వ స్తువుల విక్రయం లేదా సేవలను అం దించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని మునుపటి సంవత్సరం చివరి నుం డి 6 నెలలలోపు లేదా సమర్థ అధి కారం ఈ విషయంలో అనుమతించే తదుపరి వ్యవధిలోపు పొందినట్ల యితే మాత్రమే సెక్షన్ 10ఏ ఏ కింద మినహాయింపు అనుమ తించబ డుతుందన్నారుఆఫ్‌షోర్ డెరివేటివ్ సాధనాల ఓ డి ఐ ద్వారా పంపిణీ చేయబడిన ఆదాయం ఆఫ్‌షోర్‌తో నమోదు చేయబడిందన్నారు ఐఎ ఫ్ఎస్సి బ్యాంకింగ్ యూనిట్ సెక్షన్ 10(4ఇ) కింద పన్ను నుండి మినహాయించబడుతుందనీ తెలి పారువార్తా సంస్థలకు సెక్షన్ 1022బి కింద మినహాయింపు ఉపసంహరించుకోవాలని ప్రతిపాదించబడింది సె క్షన్ 10(46ఏ) కింద పన్ను మినహాయింపు 'కార్పొరేట్ యేతర సంస్థ లకు విస్తరించాలని ప్రతిపాదిం చబడింది.

రెడ్డిల వివాహానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కలిసి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పేరం సోదరులు నర్సనారాయణ రెడ్డి, పేరం భయపు రెడ్డి, ఆదిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు బండి గురువిరెడ్డి, హనుమంతు గుండం సింగల్ విండో అధ్యక్షుడు కోటపాడు ఈశ్వర్ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, శేఖర్ రెడ్డి, ఏజెర్ రామిరెడ్డి, వీలర్ వెంకటేశ్వర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కలపటాల గోపాల్ రెడ్డి, పెద్ద వెంకట వెంకటేశ్వర్ రెడ్డి, బి మహేశ్వర్ రెడ్డి, కె.వి శివారెడ్డి, రాంకో సిమెంట్ ప్రతినిధులు రెడ్డి నాగరాజు, రవికుమార్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

40 శాతం సబ్సిడీపై ట్రాక్టర్ల పంపిణీ

చింతూరు, జూన్ 9 (యుదార్థవాది): చింతూరులో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో శుక్రవారం కస్టమ్ హైరింగ్ సెంటర్ గ్రూపులకు ఎమ్మెల్యే ధనలక్ష్మి ట్రాక్టర్లను పంపిణీ చేశారు. నెల్లిపాక మండలం-3 చింతూరు మండలం-3, కూనవరం మండలం-1 వి.ఆర్. పురం మండలం -3 ట్రాక్టర్లు నాలుగు విలీన మండలాలు కలిపి మొత్తం 10 ట్రాక్టర్లు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రూపులకు రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించి అందజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన రైతాంగానికి మరింత లబ్ధి చేకూరే విధంగా 40 శాతం సబ్సిడీ పై ట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది. రైతులు తమ ఆర్థిక పరిధిలో రైతులకు అందుబాటులో ఉంచి, సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఎంపీపీ, జెడ్పీటీసీ, కూనవరం జెడ్పీటీసీ, నెల్లిపాక ఎంపీపీ, 4 మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కులవృత్తుల సాయానికి దరఖాస్తు చేయండి

నారాయణపేట, జూన్ 9 (యుదార్థవాది): అనర్హుల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదూ.లక్ష ఆర్థిక సహాయం అందుకుంటని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంఘాలు లబ్ధిదారులతో చేపట్టిన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జిపి శెట్టి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 21 రోజులపాటు తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో నిర్వహించిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడానికి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ సంబరాలలో 650 కళ్యాణ లక్ష్మి 34 ఇంటి స్థలాలు 12 యూనిట్ల గొర్రెల పంపిణీ, బి.సి.కుల వృత్తి 4 గురికి పంపిణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల వారిని అభివృద్ధి చేసేందుకుగాను ఒక లక్ష అందజేస్తుందని అన్నారు వారి వివరాలు నమోదుచేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి దశల్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేసి వివరిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయనిదీనికిముఖ్యమంత్రిచంద్రశేఖరరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమ సంబరాలలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వ లేని వారికి ఇంటి పట్టాలు గొర్రెల పంపిణీ ఇంకా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు.

నాసిరకం హెూటల్స్ కు ప్రజా ప్రతినిధుల ఆంద దండలు

సంగారెడ్డి, జూన్ 9 (యుదార్థవాది): ప్రజల ఆరోగ్య సంరక్షణ మహిళాగ్యం అట్టుంది ప్రభుత్వం. కల్తీ నాసిరకం ఆహార పదార్థాలను ప్రజల వద్దకు చేర్చకుండా పటిష్టమైన చర్యలు పూనుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రజలు తినే ఆహారంలో ఎలాంటి నాసిరకం మసులుకు ఉండరాదని తెలుపుతుంది. పూర్తి అధికారాలు సంఘిత ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులకు తగిన అదేశాలు జారీ చేసింది. అందుకు తగిన విధంగా పనిచేయాలని సూచిస్తున్నారు. కానీ ప్రభుత్వ సంకల్పంకు అణువ అణువుగా అడ్డుతగులుతునే ఉన్నారు నాసిరకం కల్తీ ఆహార తయారీ దారులు . సంగారెడ్డి జిల్లాలో రోజు కో కొత్త పేరుతో పుట్టుగొడుగుల్లా ఫుడ్ హెూటల్స్ రెస్టారెంట్స్ పుట్టు కొస్తున్నాయి. ఈ హెూటల్స్ ఫుడ్ అధికారుల అనుమతులు అంతంత మాత్రంగానే ఉంటాయి. వీరు పాటించే ఆహార పదార్థాలను నాణ్యత దిక్కున్నెనికే చెప్పు కోవలని సూచిస్తారు. హెూటల్స్ రెస్టారెంట్స్ వంట గదులు అపరిశుభ్రతకు నిలయాలుగా నిలుస్తున్నాయి. ఈ హెూటల్స్ పై జిల్లా ఫుడ్ అధికారుల నియంత్రణ అస్సలు ఉండదు. ఒక్కో హెూటల్స్ ఒక్కో రకం పేరున మటన్ చికెన్ మండి బిర్యానీ టిస్ట్ బటమ్స్ రుచికరమైన వంటలు మా వద్ద లభిస్తాయని అండమైన ఆఫర్స్ ట్రాయిక్ బోర్డులు పెట్టి జనం బోల్తా కొట్టిస్తున్నారు. ఏ ఒక్క హెూటల్ ఆహార ప్రమాణాలు పాటించక పోవడం విశేషం. పైన పటారం లోన లోటారం అనే చెందగా దర్శనమిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే జనం తమ ఆకలి తీర్చుటకు కొనుటకు నకిలీ నాసిరకం హెూటల్స్ వైపు పరిగెత్తుతున్నారు. జనం అవసరాలను ఆసరాగా చేసుకొని హెూటల్స్ రెస్టారెంట్స్ యాజమాన్యాలు నాసిరకం ఆహార పదార్థాలను పెట్టే పొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల సదాశివపేట గ్రీన్ బావర్చి, హైటెక్ మండి రెస్టారెంట్ సంగారెడ్డి లో అహ్వానం జహీరాబాద్ హెూటల్, వంటిట్లు దర్బార్ హెూటల్స్ పై ఫుడ్ అధికారులు తనిఖీ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏ హెూటల్ చూసిన నాసిరకం ఆహార పదార్థాలను జనం తిట్టున్నారని తెలిస్తోంది. ఈ కల్తీ ఆహారం తిని జనం అనుపత్రుల పాలు అవుతున్నారు. ఏ హెూటల్స్ చూసిన బిర్యానీ అధిక ధరలకు 180 నుంచి 200 వరకు ఛార్జీలు మూలు చేస్తున్నారు. జనం నుంచి దమ్ములు వసూల్ చేసిన హెూటల్స్ రెస్టారెంట్స్ యజమానులు నాసిరకం భోజనం పెట్టి మాపు చేతులు దులు కొట్టున్నరు.జిల్లాల్లో ఫుడ్ మాఫీయా ఆగడాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. నిజాంపుర్ గ్రామం కు చెందిన బి అరీ ఎస్ పార్టీ యువత గ్రీన్ బావర్చి మండి హెూటల్ బోజనం తీసు కొన్నారు. భోజనం పూర్తిగా నాసిరకంతో ఉండి దుర్వాసన రావడంతో హెూటల్ యాజమాన్యం నిలదీశారు. జిల్లా ఫుడ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ సిబ్బందులు చేరుకు. ఫుడ్ అధికారి తనిఖీలు చేసి నాసిరకం భోజనం తయారీ తాంటిట్స్ సీకరించారు. కుళ్ళిన మాంసం మేనే తాలింపు నూనె షేస్ట్ బటమ్స్ సీకరించారు. మేనే నూనెలో బొద్దింక పురుగులు దర్శనమ్యాయి. ఫుడ్ శాంపిట్స్ సీకరించి టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. జిల్లాలో పుట్టగొడుగుల పుట్టు కోస్తున్నా హెూటల్స్ రెస్టారెంట్స్ నియంత్రణ కరువవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నా నాసిరకం ఫుడ్ హెూటల్స్ నిసేధించాలి యువత డిమాండ్ చేస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి చటిన్ప మైయిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమం చేపడుతామని యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా ఫుడ్ ఎన్ఫొర్స్మెంట్ ధర్మేంధ్ర జిల్లాలో హెూటల్స్ రెస్టారెంట్స్ యజమానులు తప్పని సరిగా ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలకు అందించే భోజనం నాసిరకం ఉందరాని అన్నారు. గ్రీన్ బావర్చి మండి హెూటల్స్ తనిఖీ లు చేపట్టామని నాసిరకం ఫుడ్ శాంపిట్స్ సీకరించి టెస్టింగ్ ల్యాబ్ కు పంపామని. రిపోర్టు రాగానే తగు పరమైన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తనిఖీ లో నాసిరకం బటమ్స్ వంటనూనెల ప్రీజ్ లో స్టోర్ చేసిన మాంసం స్వీట్లు సీజ్ చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఏ హెూటల్ అపరిశుభ్రమైన ఆహారం ప్రజలకు అందించిన కటిన చర్యలు తీసుకోని ఫుడ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

నేటి నుండి.. సిఐటియు రాష్ట్ర సమావేశాలు

తిరువీర, జూన్ 9 (యుదార్థవాది) తిరువీరలో జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు సిఐటియు నాయకత్వం కార్మిక సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడానికి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి పచ్చి వ్యతిరేకతతో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై ప్రకటన చేసింది. ప్రభుత్వ విధానాలు కార్మిక వర్గాన్ని మోసపుచ్చే ఫైఖితో ఉండని సిఐటియు ఖండిస్తున్నది. గ్యారంటీ పెన్షన్ స్కీంలో కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ గ్యారంటీ ఏమీ లేదు. పెన్షన్ కోసం కార్మికుల జీతంలో చెల్లించే 10 శాతం మాత్రమే గ్యారంటీ చేసారు. దీనిని నేతి బీరకాయలో నెయ్యి చందంగా భావించవచ్చు. కార్మికులకు చెల్లించే పెన్షన్లో గ్యారంటీ లేదు. కాంట్రాక్టు కార్మికులను 10,117 నుండని పర్మినెంట్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ జైనెన్ఆర్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కానీ, పాదయాత్రలో కానీ 2.4 మంది లక్షల మంది కాంట్రాక్ట్. అప్లర్ సోర్స్ ఉద్యోగులను మొత్తంగా పర్మినెంట్ చేస్తామన్న వాగ్దాన నీటి మూట లాగా అయ్యింది. నేషనల్ హెల్త్ మిషన్, మున్సిపల్, టీటిడి, స్కిమ్స్ ఆసుపత్రి, ఉపాధి పథకం, వెలుగు ఆకెపి, కస్తూరిబా విద్యా కేంద్రం, ప్రభుత్వరంగ సంస్థలలో ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడు కూడా పర్మినెంట్ కావడం లేదు. పిఆర్సి డిఏ బకాయిల చెల్లింపుకు నాలుగు సంవత్సరాల సమయం తీసుకోవడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరిగింది. వయస్సు పరిమితిని 62 సంవత్సరాలకు పెంచకపోవడం అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో దేశంలో ప్రథమ స్థానంలో ఉందానే లక్ష్యంతో రాష్ట్ర కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తున్నది. తిరుమల, తిరుపతి దేవస్థానంలో పాతికేళ్లకు పైగా పని చేస్తున్న అటవీ కార్మికులు రెగ్యులరైజేషన్ కోసం 945 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. స్కీం కార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం అనేక సంవత్సరాల నుండి జీతాలు పెంచాలని పోరాడుతున్నా కనీసం తెలంగాణతో సమానంగా జీతాలు కూడా పెంచలేదు. రిట్రెంచ్మెంట్ బెనిఫిట్ గ్రాట్యూటీ చెల్లించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. ఆసెంబ్లీ సమావేశాలలో జరిగిన చర్చలో అంగన్వాడీ నాయకులతో చర్చిస్తామని ఇచ్చిన హామీని కూడా నేటికీ అమలు చేయలేదు. పిఆర్సి జరిగిన పదిహేను మాసాలు పూర్తవుతున్నా కూడా విద్యుత్ కార్మికులకు నేటికీ పిఆర్సి ఒప్పందమే జరగలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల సమస్యలను సిఐటియు రాష్ట్ర కమిటీ చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడానికి తిరుపతి వేదిక కాబోతున్నదని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, కోశాధికారి కేవీఎన్ ప్రసాదరావు, ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. వాణిశ్రీ, ఏపి రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అప్లర్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి ప్రైజర్ జి. నాగవెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై సమీక్షా సమావేశం ఎమ్మెల్యే రెడ్యా నాయక్

దోర్నకల్, జూన్ 9 (యుదార్థవాది) ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి కులాయి ద్వారా శుద్ధిచేసిన నిరు అందిస్తున్నామని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ అర్థబ్యూఎస్ అధికారులు సర్పంచులు కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాల దృశ్య గ్రామాలలో తండాలలో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాలని అదేశించారు ముఖ్యమంత్రి కెసిఆర్ మిస పుత్రిక మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి కులాయి ద్వారా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అందిస్తున్నామని కొన్ని గ్రామాలలో నీరు అందని చోట పంచాయతీరాజ్ డి ఈ, ఏఇల కు వెంటనే పైప్ లైన్ ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని అదేశించారు, గత ప్రభుత్వాల కాలంలో తాగు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మహిళల కష్టాలు పోయాయని అన్నారు, నమనవేశంలో ఎంపీపీ డి ఎస్ బాలు నాయక్, ఎంపీటీసీ అపర్ణ, మున్సిపల్ వైస్ర్ పాంకదోర్ వీరన్న, వైస్ వైస్ర్ శేక బోయిన కోటిలింగం, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణ, సింగిల్ విండో అధ్యక్షుడు చే రెడ్డి బిక్షం రెడ్డి, పాడిపెల్లి రామనాథం, గొర్ల సతిరెడ్డి, అధికారులు సర్పంచులు పంచాయతీ కార్మదర్శులు పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

విశాఖపట్నం, జూన్ 9 (యుదార్థవాది) ఈ నెల 11 వ తారీకున కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విశాఖ పర్యటన ఐపారంగ సభ సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన విశాఖ నగర పోలీస కమిషనర్. త్రివిక్రమ వర్మ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పర్యటించే ప్రాంతాలైన ఐ.ఎన్.ఎస్ డేగ,ఎయిర్పోర్ట్, వాల్తేరు రైల్వే గ్రౌండ్ ఐస చేయు పోర్టు గెస్ట్ హౌస్, వుడా చిల్డ్రన్ థియేటర్ తో పాటూ కేంద్ర హెూం మంత్రి పర్యటించనున్న ఇతర ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను సి.పి పరిశీలించి తగు అదేశాలను జారీ చేశారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మరియు కేంద్ర హెూం మంత్రి నగర పర్యటన సజావుగా సాగేలా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర పోలీస ఉన్నతాధికారులు ఇతర అధికారులు పిబ్బంది పాల్గొన్నారు.

కులవృత్తులకు పూర్వ వైభవం..

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, జూన్ 9 (యుదార్థవాది) ఐదుగు, ఐలమీన వర్గాలు, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శు క్రవారం మహబూబ్ నగర్ లోని శిల్పారామంలో నిర్వహించిన మహబూబ్ నగర్ నియోజకవర్గ స్థాయి సంక్షేమ సంబరాలలో మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి 540 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 5 కోట్ల 40 లక్షల 62 వేల 640 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. బ్యాంకుల అనుసంధానంతో 21 మహిళా స్వయం సహాయక సంఘాలకు కోటి14 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఒక్కొక్కటి లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల విలువవేసే 18 గొర్రెల యూనిట్లను రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కింద పంపిణీ చేశారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల పై ఆధార పడే వీటీ కులాలకు ఆర్థిక అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో ఈరోజు నుండి ప్రారంభించగా, ఆ పథకం కింద రేమండి లబ్ధిదారులకు లక్ష రూపాయలను 100శాతం సబ్సిడీ చెక్కులను అందజేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా 52మంది లబ్ధిదారులకు చెక్కులను అందించగా, అందులో 38 మందికి లక్ష రూపాయలు చొప్పున, 14మందికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఇదేకాక కులాంతర వివాహం చేసుకున్న ఒకరికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. 144 మంది లబ్ధిదారులకు సాంఘిక సంక్షేమ ఇక్ష పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు 200 రూపాయల పెన్షన్ని నైతిక నక్రమంగా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల 2016 రూపాయల పెన్షన్ ఇచ్చి పేదలలో భరోసాని కల్పించామని అన్నారు. అతి పేద కులాలు, వృత్తులు చేసుకునే వారికి,కుల వృత్తుల పై ఆధార పడి జీవించే వీసీలకు లక్ష రూపాయల దొమ్మిది తిరిగి రూపాయి కూడా చెల్లించకుండా 100శాతం సబ్సిడీతో ఏర్పాటుచేసిన బిసి కులాల సంక్షేమ పథకం కింద ఈరోజు నుండే రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని, మహబూబ్ నగర్ లో ఈ పథకం కింద చెక్కులు అందించామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాల వర్గాల సంక్షేమంలో భాగంగా మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఏదో ఒకరకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు, కేసిఆర్ కిట్, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్ ఇస్తున్నామని, గ్రామాలలో సృశాన వాటికలు, హరితహారం కింద మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు, ఫ్రెగ్రీఫ్రెస్ పెష్ప ప్రతి ఊరికి ట్రాక్టర్ వంటివి ఏర్పాటు చేశామని,అలాగే ఆయా కులవృత్తులకు చూర్ణవైభవం తీసుకొచ్చే విధంగా చేతివృత్తులు,కులవృత్తులకు చేయూతనిచ్చామని, మత్స్య కార్మిక

లకు వలలు ఇతర సబ్సిడీ పథకాల అందించామని, రెడువులలో ఉచితం గా చేప పిల్లలను పంపిణీ చేశామని, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, దళితులకు దళిత బంధ్ కింద పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు .మహబూబ్ నగర్ సమీపంలోని దివిటిపల్లి ఐటి కారిడార్ లో రానున్న కాలంలో అనేక పెద్ద కంపెనీలు వచ్చి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, మహబూబ్ నగర్ ను ఇంకా మంచి అభివృద్ధి చేస్తామని, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఒక బృందంగా ఏర్పడి లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున వచ్చే అన్ని రకాల లబ్ధిని సకాలంలో అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ వైర్మన్ కే.సి నర్సింహులు, ముడా వైర్మన్ గంజి వెంకన్న, ఎంపీపీ సరిత్రీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్, టీసీ సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి ఫైటన్ పాల్, ఎస్ ని కార్పొరేషన్ ఈడి యాదయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్ లో.. లబ్ధిదారుల నిరసన



హనుమాన్ జంక్షన్, జూన్ 9 (యుదార్థవాది): బావులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ లోని జగనన్న లేఅవుట్ లో రెండవ రోజు కొనసాగుతున్న లబ్ధిదారుల నిరసన. లబ్ధిదారుల నిరసనకు స్పందించిన రెవెన్యూ అధికారులు. జగనన్న లేఅవుట్ ధ్వంసం చేసిన టీడీపీ నాయకులు పై ఫిర్యాదు చేసిన విఆర్ఓలు. విఆర్ఓలు ఫిర్యాదుతో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో టీడీపీ నాయకులపై కేసు నమోదు. వేలేరుకు చెందిన టీడీపీ నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావుతో పాటు మరికొందరి పై కేసు నమోదు చేసిన పోలీసులు.

గేదాపల్లి: రామగుండం ఏరియా-2 ఓసిపి3 కృష్ణ భవన్ లో శుక్రవారం ఉదయం 7 గంటలకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ నూతనోత్సవం జరిగింది.పతాకావిష్కరణ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ నూతనోత్సవంలో అధ్యక్షులు యాదగిరి సత్యన్న పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల పొరాట స్ఫూర్తితో తెలంగాణ వచ్చిందని, దేశ రాష్ట్ర అవసరాలకు సంపదను తీయుటకు సింగరేణి కార్మికుల ప్రాణాలను పైకం లెక్కచేయకుండా భూగర్భంలోకి పోయి సంపదను తీస్తూ,ఆర్థిక వనరులు కల్పిస్తున్న సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే అదాయ పన్ను చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ వేజ్ బోర్డు ద్వారా మెరుగైన వేతన అలవెన్సులు బిఎంఎస్ కృషి ఫలితంగా సాధించామని,ఇది చారిత్రాత్మకమైన ఒప్పందమని తెలిపారు. కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్,జెకిసిసిఇ సభ్యులు, కోల్ సెక్రెటరీ అమృతలాల్ మీనా ని కలిసి జేకిసిసిఇలలో కుదుర్చుకున్న ఒప్పందాలను పిల్లైనంత త్వరగా బొగ్గు మంత్రిత్వ శాఖ అమోదించెలా కృషి చేస్తున్నారని కార్మికులకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి పొదుపుకుంగా ఉండాలని , ప్రతి కార్మికుడు తన ఖాతా వివరాలను ఎప్పటికప్పుడు చూసుకునే విధంగా డిజిటల్ ఆన్ లైన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని చేసిన విజ్ఞప్తిని బొగ్గు శాఖ మాత్యులు ప్రహ్లాద్ జోషి, కోల్ సెక్రెటరీ అమృతలాల్ మీనా, సీఎంఒఎఫ్ కమిషనర్ డిజిటల్ ఆన్ లైన్ సిస్టం ద్వారా భవిష్యనిధిని చూసుకునే విధంగా జూన్ మాసం నుండి సేవలను అందిస్తున్నారని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి 35% వాటాను చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎవరెవరిలలో కారాసి రెడ్డి,వెంకట్ రెడ్డి,సత్యనారాయణ,ప్రమోద్,వంగల విజయ మోహన్, సూతి శ్రీమన్నారాయణ, అజ్మీరా కిషా,ముదాం సత్యన్న, కల్వల రాజేష్, బానోతు రంజత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన

ఐఫ్‌టియు జిల్లా అధ్యక్షులు నరేష్

గేదాపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా CPI (ML) న్యూడెమోక్రసీ అనుబంధ సంఘాల నాయకులు ఆశోక్, మేఘరు చంద్రయ్య లను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ ఐ ఎఫ్ టి యు నాయకులు శుక్రవారం గోదావరిఖని ఫైలాన్ వొరక్షవద్ద నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. అనంతరం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తే , తిరిగి ప్రజా ఉద్యమం ద్వారానే కేసీఆర్ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని అన్నారు. దళిత ఉత్సవాల పేరు తో ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, జిల్లాలో పర్యటనలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలపై నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పర్యటనల సందర్భంగా ప్రజా ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని అక్రమంగా అరెస్టు చేసిన వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొట్టు రవ కుమార్, నాయకులు బద క్రావన్, రవిందర్, రమేష్, నరేష్, రవి, హారీష్, నాగేందర్, సాయి. తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

ఏఐటియుసి నాయకులు

గేదాపల్లి: కేసీఆర్ మంచిర్యాల పర్యటన సందర్భంగా ప్రజా సంఘాల నాయకులను, ప్రతిపక్ష పార్టీ నాయకులను, సిపిఐ పార్టీ నాయకులను పోలీసు లు అక్రమంగా అరెస్టులు చేసి పోలీసు స్టేషన్ లలో నిర్బంధించడాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్,సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని ఏఐటియుసి నాయకులు శుక్రవారం సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన తో సంబంధం లేని ఏఐటీయూసీ నాయకులు ఎల్.ప్రకాశ్, బుర్ర తిరుపతి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ లను గోదావరిఖని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లలో నిర్బంధించడాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్,సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని ఏఐటియుసి నాయకులు శుక్రవారం సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన తో సంబంధం లేని ఏఐటీయూసీ నాయకులు ఎల్.ప్రకాశ్, బుర్ర తిరుపతి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ లను గోదావరిఖని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు.కెసిఆర్ అధ్రజాస్వామిక రాజ్యాంగాన్ని, రాజ్యాంగ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని,ప్రభుత్వ అరాచకాలను, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రాష్ట్రంలో రాచరిక పాలన తలపించే విధంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని,రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వ పునాదులను ప్రజలు పెకిలించాలని పిలుపునిచ్చారు

అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్

గేదాపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా రామగుండం సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టి చేశారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గొంతెత్తినందిం, ఉద్యమించే నాయకులను, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రాష్ట్రంలో రాచరిక పాలన తలపించే విధంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని,రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వ పునాదులను ప్రజలు పెకిలించాలని పిలుపునిచ్చారు



భాగస్వామ్యం అష్టతుండటం వలనే ఒకప్పటి పల్లె నేడు అదర్శవంతమైన పట్టణమైందన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ వంశీ కృష్ణ, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబర్ పేటలో సంక్షేమ సంబురాలు

ముఖ్య అతిథిగా పాల్గొనిన హోం మంత్రి మహమూద్ అలీ

గోల్కొండ జాక్ 8 (యదార్థవాది):తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో అంబర్ పేటలో తెలంగాణ సంక్షేమ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మంత్రి మహమూద్ అలీ తో కలిసి సుమారు 100 మందికి కొత్తగా పెన్షన్లు, ఒకరికి కళ్యాణలక్ష్మీతో పాటు ఐదు మంది లబ్ధిదారులకు వీసీ లోన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలిచాయని చెప్పారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ 2014 లో తెలంగాణ అవిర్భవించి రాష్ట్రం అంతటా వీకటేసిని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన దార్శనికతతో ప్రజలకు కొత్త వెలుగులు అందించారని చెప్పారు. ప్రజల సంక్షేమంతోనే రాష్ట్ర అభివృద్ధి ముడిపడి ఉంటుందని నిర్ధరుంది, అనేక రకాల పథకాల ద్వారా ఇప్పటికే సుమారు 2.29 లక్షల కోట్ల సంక్షేమాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, ఆరోగ్య లక్ష్మీ, గృహ లక్ష్మీ, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తూ, సీఎం కేసీఆర్ ఒక విప్లవాన్ని సృష్టించారని ఎమ్మెల్యే వెల్లడించారు. అంబర్ పేట నియోజక వర్గంలో ప్రతీ నెల 20 వేల మందికి ఆసరా పెన్షన్లు, 2300 మందికి ప్రత్యేక ప్రతిభావంతుల పెన్షన్లు అందిస్తున్నామని, 7631 మందికి సుమారు 76 కోట్ల రూపాయల కళ్యాణలక్ష్మీ, 1461 మందికి 7.56 కోట్ల విలువైన్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అలాగే 1121 మందికి 1.91 కోట్ల విలువైన ఎల్ఓసీ లు అందించామని ఎమ్మెల్యే చెప్పారు. అదే విధంగా సుమారు 100 మందికి 10 లక్షల చొప్పున దళిత బంధు అందించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు సుమారేవికపై మాట్లాడుతూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ సంక్షేమ ప్రదాత సీఎం కేసీఆర్ కు , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్ , దూసరి భవాణి గౌడ్, డీఎ్మ్మెటీ మున్సిపల్ కమిషనర్ వెఙగోపాల్ యూనీట్ డైరెక్టర్ రజిత, అంబర్ పేట ఏమ్మార్వో లలిత నోడల్ ఆఫీసర్ అశ్వన్ ట్రైబల్ వెల్ఫర్ డీఎ్మ్మెటీ డైరెక్టర్ సంధ్య ఏఎంసీఓఓ జ్యోత, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

పటాన్ చెరులో ఘనంగా సంక్షేమ సంబరాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు జాక్ 8 (యదార్థవాది):ప్రతి ఇంటా సంక్షేమం, గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిన్న రాత్రి శుక్రవారం పటాన్ చెరు మండలం పాటి గ్రామ పొరిస్థలో గల ప్రైమేరు ఫంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయి సంక్షేమ సంబరాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, నియోజకవర్గంలోని వివిధ పథకాల లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అన్న ధృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దూసుకెళ్తుందని తెలిపారు. దీని వల్లా లోని కులవృత్తుల సంక్షేమం కోసం లక్ష రూపాయల అర్థిక సహాయం పథకాన్ని కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.బ్యాంకుల లింకేజీ లేకుండా నేరుగా లబ్ధిదారు ఖాతాలోకి జమ చేసి,వారి ఆర్థిక పరిస్థితికి బాటలు వేస్తోందని తెలిపారు.అనంతరం వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రోజుకు 18 గంటలు కష్టపడుతూ అనునిత్యం అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లాంటి వ్యక్తులు ఎమ్మెల్యేగా లభించడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ హ్యాట్రిక్ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల పల్లె కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రకాశ్,డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు,ఎంపీపీలు దేవానందం,సుమ్మ శ్రీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి,సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, లలిత పోరుచెర్లి,కార్పొరేటర్లు కుమార్ యాదవ్,సృష్ణ నాయక్, సింధు ఆదర్శ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్,మాజీ ఎంపీపీ శ్రీలేఖా యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వివిధ కమిటీల చైర్మన్లు,సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

అవయవ దానకర్ణుడు లక్ష్మారెడ్డి

ఎష్టెని చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

మనోహరాబాద్ జాక్ 8 (యదార్థవాది): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సింగిరెడ్డి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ అభివృద్ధి సురక్ష దళాల్లో ఉత్సవంలో పాల్గొని విధులు నిర్వహించుకొని తిరుగు ప్రయాణంలో అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందరు జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కానిస్టేబుల్ సింగిరెడ్డి లక్ష్మారెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. కానిస్టేబుల్ సింగిరెడ్డి లక్ష్మారెడ్డి మృతి చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునితో కోరుకున్నారు. కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి అవయవాల దానం కిడ్నీ, గుండె, కాలేయం, కండ్లు అవయవ దానం చేయడం చాలాగొప్ప విషయం అన్నారు. ఈ అవయవ దానంతో ఎనిమిది మంది ప్రాణాలను నిలపే గొప్ప అవయవ దాన కర్తుడు కానిస్టేబుల్ సింగిరెడ్డి లక్ష్మారెడ్డి అని చైర్మన్ వంటేర్ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి గారు సేవలను గుర్తు చేశారు. వారి వెంట సర్పంచ్ల ఫోరం మహిపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

రెచ్చిపోతున్న కబ్జాదారులు

సాధారణ వ్యక్తిని ఇల్లు కట్టుకొని వ్యర..!

న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన రెవెన్యూ అధికారులు

తూఫ్రాన్ జాక్ 8 (యదార్థవాది):తూఫ్రాన్ మున్సిపల్ కుబ్రతుకుతెరువు నిమిత్తం సిద్దిపేట జిల్లా నుండి పలు జీవిగా వచ్చి గత పది సంవత్సరాల నుండి కాయకష్టం చేసుకొని జీవిస్తున్న వ్యక్తి గరుప్పగారి సుధాకర్ భార్య మమత వీరికి సంతాపం ఇద్దరు ఉన్నారు. భార్య భర్తలు ఇరువురు కష్టపడుతూ కొద్దో గొప్పో సంపాదించుకొని ప్లాట్ తీసుకొని ఇల్లు కట్టుకొని జీవిస్తామని ఎంతో ఆశతో 120 గజాల స్థలాన్ని ఖరిద్ది. కార్యాలయ సమీపంలో తీసుకోవడం జరిగింది.కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యక్తులు వారిపై ఇతరుల చేత దాడి చేయిస్తూ ఈ స్థలం మాదని దౌర్జన్యంగా బెదిరింపులకు గురి చేస్తున్నారు. గతంలో ఇట్టి విషయంపై పిఎస్.లో నరసు వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఇట్టి భూమిని ఏదు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకుని, రిజిస్ట్రేషన్ చేసుకున్నారు రిజిస్ట్రర్ రాయ్‌మెంట్ నెంబర్ 1583. ఇట్టు కట్టుకునే క్రమంలో మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకొని, పనులను కొనసాగించి ఇట్టు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నారు. కాని కొంతమందిని వారి ఇంటి మీదికి తోబుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ ఐ. నాగరాజు ఏఆర్ఐ. అంజనేయులు వెంటనే స్పందించి సరిద్ద వ్యక్తి వద్దకు వచ్చి విచారణ చేశారు. మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

హోం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

హన్మకొండ జాక్ 9 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే నూతన చర్లపల్లి పోలీస్ స్టేషన్ , ఉప్పల్ ఎమిన్ పోలీస్ స్టేషన్ ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హోంరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా హోం మంత్రి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ జనంవలి వెంకటేశ్వర రెడ్డి గద్దం రవికుమార్ గరిక సుధాకర్ కాటేపల్లి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా సభను జయప్రదం చేయండి

బిజేపీ ఎంపి సిఎం రమేష్

(యదార్థవాది) రాజాపట్నం. మోదీ ప్రభుత్వం తొమ్మిది ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపిలో ఏర్పాటు చేసిన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న అమిత్ షా సభను జయప్రదం చేయాలని సియం రమేష్ పిలుపు నిచ్చారు. బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఈనెల 11 వ తారీఖున విశాఖ నగరం రైల్వే గ్రౌండ్స్ లో సాయంత్రం మోదీ తొమ్మిది ఏళ్ల పాలన విజేత్వవాలు కార్యక్రమం జరుగుతుందన్నారు.ఆ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.<తర్వలోనే బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వస్తుందని అమిత్ షా అందరి నేతలతో భేటీ అవుతారని సీఎం రమేష్ అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ మాట్లాడుతూ అమిత్ షా పర్యటన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ఈ సభకు 50 వేలకు పైగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరవుతారని ఆయన తెలియజేసారు.అనంతరం పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు,నెయిల్ స్వతంత్ర డైరెక్టరు కాశీవిశ్వనాధ్ రాజు, బీజేపీయం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు వందనం

హాజరైన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతూరు, జూన్ 9 (యదార్థవాది): అల్లూరి సీతా రామరాజు జిల్లా రంప రోవరం నియోజకవర్గం చింతూరు ఎంపీడీఓ కార్యాలయంలో చింతూరు మండలం గ్రామ వాలంటీర్ల వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు శాలువా కప్పి, మెడల్ ప్రదానంచేసి, సర్టిఫికేట్లు అందించి సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారు అని తెలిపారు. వాలంటీర్లు మరింత బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు జడ్పీటీసీ చిచ్చిడి మురళి,ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ సుధాకర్(చిన్ని), చింతూరు సర్పంచ్ కారం కన్నారావుతో పాటు మండలం లో ఉన్న సర్పంచ్ లు,ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

ఉంగుటూరు, జూన్ 9 (యదార్థవాది): ఉంగుటూరు మండలం ముక్కపాడు గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన ఎంపీడీవో జిఎస్ వి ఏ శేషగిరిరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ నిధులు వూడిక తీయడం జరుగుతుంది. ఈ చెరువు వూడిక తీయడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరుగుతుంది. రైతులకి ఉపయోగపడుతుందని తద్వారా గ్రామంలో 150 మంది కూలీలకు పని కల్పించడం జరుగుతుందని తెలిపారు. పనిచేస్తున్న కూలీలు అందరికీ కొలతలపై, వేసవికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు రూ.272 ప్రభుత్వం కేటాయించినప్పటికీ కొంతమేర తగ్గుతున్న మాట వాస్తవం అలా తగ్గకుండా రూ.272 కూలీలకు అందాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది. పనికి హాజరైన వారికి మస్టర్ వేయాలని, పనికి హాజరు కాని వారికి వేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు మరియు0 ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ప్రజా గర్జనను జయప్రదం చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి

అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 9 (యదార్థవాది) కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు, హయత్ నగర్ ఉమ్మడి మండలకమిటీ కుంటుపూర్ గ్రామ పరిధి భూ పోరాట కేంద్రం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3లో కొత్తగూడెం బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ ముత్యాల యాదిరెడ్డి, సాపిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మక్ ఆధ్వర్యంలో శుక్రవారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ యువజన మహిళా లోకం ైెతన్య పరిచేలా రైతు కష్టాలను అదిగ మించేందుకు ప్రజా పోరాటాలు నిర్మించేలా కొత్తగూడెం సిపిఐ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో సిపిఐ విధానాలు ప్రజలిచేందుకు నిర్ణయం జరుగుతుందని ఈ సందర్భంగా మీటింగ్ విజవంతం చేయుటకు పార్టీ శ్రేణులు సానుభూతి పరులు వేలాదిగా తరిలి 11వ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబదీయాసీ జిల్లా నాయకులు అజ్మీర్ హరినింగ్ నాయక్, దిగోజు వేణుగోపాల చారి పాన్నాల యాదగిరి కేతరాజు నరసింహ, ఏశాల నరసింహ, దాసరి ప్రసాద్, నారాయణ, కాటి అరుణ, వట్టి నవనీత, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హాజరైన జెడ్పీ టీసి బంగిదాసు గౌడ్ గ్రామ సర్పంచ్ దూసరి సుజాత

అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 9 (యదార్థవాది): అబ్దుల్లాపూర్ మెట్ మండలం కాచారెపల్లి గ్రామంలో జడ్పీ నిధులు రూ.4లక్షల40 వేలతో చేపట్టిన యుజడీ ఇతర అభివృద్ధి పనులకు మండల జెడ్పి టిసి బంగిదాసు గౌడ్ గ్రామ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామాల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన శ్రీధర్ రెడ్డి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యదర్శికి పిత్రువియోగం

ఆత్మకూరుఎం, జూన్ 9 (యదార్థవాది): మండలంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ తండ్రి బుర్ర చంద్రయ్య శుక్రవారం పుణ్యాన్నం అనారోగ్యంతో మరణించగా బీఆర్ఎస్ మండల నాయకులు పిళ్లి సుందర్ వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిళ్లి గంగయ్య,నిమ్మల సత్యం గౌడ్, కుమ్మ సోమయ్య, నీరుమాల వెంకటేష్, మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలు ఆర్థికంగా ఎదగాలి..

చేతి కుల వృత్తుల వారికి లక్ష ప్రోత్సాహం

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జూన్ 9 (యదార్థవాది) కుల,చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న వారి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ప్రకటించడం మంచి నిర్ణయమని, ఆయా వృత్తుల వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖమ్మంలో జరిగిన తెలంగాణ సంక్షేమ సంబురాలు, లబ్ధిదారులతో ఎర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, మేదర వంటి కులవృత్తులు, చేతివృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని ఇటీవల కేబినెట్ ఆమోదించిన రోజుల వ్యవధిలోనే సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఈ పథకాన్ని అమలు చేయడం వారికే సాధ్యమన్నారు. వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు.ఇందుకోసం రూపొందించిన వెబ్‌సైట్‌లో ఆయా కులాలకు చెందిన వారు ధరఖాస్తు చేసుకుని ఆయా పథకం ద్వారా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కుల వృత్తులు, చేతివృత్తులకు సంబంధించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.రాష్ట్రంలోని ప్రతి పేద వాడు, సామాన్యుడు ఆర్థిక పరిపుష్టి సాధించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని, పేదల కోసం ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుంది మన ప్రభుత్వమే అన్నారు. వారి అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి

కేసీఆర్ కి చిత్తశుద్ధి ఉందని, అందుకే ప్రజా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్-92 రఘునాథపాలెం-20 మొత్తం-112 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి/షాది ముభారక్ చెక్కులకు గాను రూ.1.12 కోట్ల విలువైన చెక్కులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు. మంత్రి పువ్వాడ సిఫారసు మేరకు మంజూరు 212-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు గాను రూ.79.82 లక్షల విలువైన చెక్కులను మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు ఖమ్మం నియోజకవర్గం పరిధిలో కళ్యాణ లక్ష్మి/షాది ముభారక్ పథకం,ఏఎంఆర్ ఎఫ్ చెక్కులను గాను నేడు రూ.100.90 కోట్ల మొత్తాన్ని అదిగమించామని మంత్రి పువ్వాడ సగర్వంగా ప్రకటించారు. పేదలకు జీఓ నెంబర్ 58, 59 పట్టాలు పంపిణీ. ప్రభుత్వ జాగాలో నివాసం ఏర్పరచుకున్న ప్రతి పేదవారికి జీవో నెంబర్ 58&59 పథకం ద్వారా మంజూరు చేసిన ఇళ్ళ పట్టాలను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పంపిణీ చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులు నేటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి మరల దరఖాస్తు చేసుకున్న వారికి కూడా పట్టాలు ఇస్తామన్నారు. రఘునాథపాలెం మండలంలో 2 పట్టాలు, ఖమ్మం కార్పొరేషన్ లోని 31, 30, 32, 34, 28, 46, 47 4&A డివిజన్ లకు చెందిన మొత్తం 148 పట్టాలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జి.ఓ.నెం.58, 59 పథకం క్రింద ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా నిర్మాణం చేసుకున్న నివాసాలకు వారికి పూర్తి హక్కు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం లోనే మొదటిగా జి.ఓ.నెం. 58, 59 పథకం క్రింద పెద్ద ఎత్తున పట్టాలు సిద్ధం చేసి మనుషిపెన్నుదగా లేని విధంగా ఈ పథకం ద్వారా తాళ్ళ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జి.ఓ నెం.58, 59 పథకం క్రింద ఎలాంటి ఆదెరువు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం వారి ఇంటిపై వారికి పూర్తి హక్కు కల్పించేందుకు సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటికే 2 వేల 500 మంది పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి ప్ గౌతం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, మేయర్ ఫాతిమా, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కెన్యా కిసుముతో.. నరువి ఆసుపత్రి ఒప్పందం

తిరుపతి, జూన్ 9 (యదార్థవాది) కెన్యా దేశములోని కిసుము రాష్ట్రంతో వేలూరు నరువి ఆసుపత్రి లో మేమొరాండ ఆఫ్ అండర్ స్టాండింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. కెన్యాలోని 47రాష్ట్రాలలో ఒకటైన కిసుము తో ప్రకారం వేలూరులోని నరువి ఆసుపత్రితో మెమరాండ ఆఫ్ అండర్ స్టాండింగ్(ఎంఒయూ) ఒప్పందం కుదుర్చుకుంది. తమ దేశానికి చెందిన రోగులకు రేడియాలజీ, న్యూరాలజీ, కార్డియ్ చికిత్స, వైద్యం అందజేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. కిసుము రాష్ట్ర గవర్నరు, కెన్యా మాజీ క్యాబినెట్ మినిస్టర్ ప్రొఫెసర్ అన్యాంగ్ నియోంగో ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఆయన మాట్లాడుతూ వెల్లర్ కెన్యాలోని కిసుము దేశంలోని రోగులకు అనారోగ్యానికి వైద్యం అందలేక పోతోందని తెలిపారు. కిసుము రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యం అందజేయడానికి నరువి ఆసుపత్రితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వైద్య రంగంలో భారత దేశం మందంలలో ఉందని, ముఖ్యంగా ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రపంచ స్థాయిలో ఉందని అన్నారు. తాము భారత దేశంలోని నరువి లాంటి ఆసుపత్రుల నుంచి నేర్చుకోవాల్సి ఉందని చెప్పారు. నరువి ఆసుపత్రి ఎండీ డాక్టర్ సంపత్ మాట్లాడుతూ

బోస్ మాలో, కాన్సర్ చికిత్స కోసం కిసుము రాష్ట్ర జెలిగేషన్ తమతో సంప్రదించిందని తెలిపారు. కిసుము రాష్ట్రం అంతర్జాతీయ సమావేశానికి ఆతిథ్య మిస్తున్నట్లు తెలిపారు. అందులో నరువి ఆసుపత్రి పాల్గొనడమే కాకుండా కొంత మంది వైద్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నరువిలో వివిధ దేశాల నుంచి వస్తున్న రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా దేశంలోని అస్సాం, మణిపూర్, మేఘాలయ, నాగలాండ్ లతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తెలంగాణా రాష్ట్రాల నుంచి కూడా రోగులు చికిత్స కోసం వస్తున్నట్లు తెలిపారు.

తిరుపతి-నెల్లూరు మధ్య.. ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

- తిరుపతి నుంచి ఆరు, నెల్లూరు నుంచి ఆరు బస్సుల రాకపోకలు
- సర్వీసులు ప్రారంభించిన ఆర్ టి సి చైర్మన్ మల్లికార్జున రెడ్డి

తిరుపతి, జూన్ 9 (యదార్థవాది) నెల్లూరు జిల్లా ప్రజలకు విద్యుత్ ఏ సి బస్సుల సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏ పీ ఎస్ ఆర్ టి సి) చైర్మన్ ఏ.మల్లికార్జున రెడ్డి శుక్రవారం నెల్లూరు - తిరుపతి మధ్య ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి-నెల్లూరు మధ్య 12 బస్సులు రాకపోకలు సాగించనున్నాయి. ఆరు బస్సులు నిర్దేశ సమయంలో నెల్లూరు నుంచి బయలు దేరితే మరో ఆరు బస్సులు తిరుపతి నుంచి ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ఏ పీ ఎస్ ఆర్ టి సి ఎలిక్ట్రా లిమిటెడ్ సంస్థకు చెందిన 50 బస్సులను తిరుపతి తిరుమల మధ్య నడుపుతోంది. కొద్ది రోజుల క్రితం తిరుపతి- కడప మధ్య కూడా ఎలక్ట్రిక్ ఏ సి బస్సుల సేవలు ప్రారంభం అయ్యాయి. తాజాగా నెల్లూరు- తిరుపతి రూట్లో ఎలెక్ట్రా గ్రీన్ టెక్ ఏ సి విద్యుత్ బస్సుల సేవలను ఏపీ ఎస్ ఆర్ టి సి ప్రారంభించింది. ఈ బస్సులో డైవర్ సహా 35 మంది ప్రయాణం చేసేందుకు అవకాశం ఉంది. ట్రాఫిక్, ప్రయాణికుల సామర్థ్యాన్ని బట్టి ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 200 కిలోమీటర్లు ఈ బస్సులు ప్రయాణం చేస్తాయి. ఈ సందర్భంగా

మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితమే లక్ష్యంగా ఆర్ టి సీ విద్యుత్ బస్సులను ప్రవేశ పెడుతోందని చెప్పారు. త్వరలో మరిన్ని పట్టణాల నుంచి విద్యుత్ బస్సుల సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుని, తిరుమల, తిరుపతి కడపల మధ్య రాకపోకలు సాగిస్తున్న విద్యుత్ బస్సులకు మంచి ఆదరణ లభిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎస్ ఆర్ టి సి జోనల్ చైర్మన్ బత్తల సుబ్బన్న, ప్రజారవాణా శాఖ, ఎలెక్ట్రా గ్రీన్ టెక్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుప త్రులలోనే ప్రసవాలు

జిల్లా మాతా శిశు సంరక్షణ వైద్య ఆరోగ్య అధికారి డా.సాయిబాబా

వికారాబాద్, జూన్ 9 (యదార్థవాది) వైద్యం నిమిత్తం ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా.సాయిబాబా చెప్పారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వర్యమ్మక్షణలో భాగంగా జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా.సాయిబాబా కోడంగల్ నియోజకవర్గం లోని అంగడి రయిచూర్ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి పరిశీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ ల తో పాటు వైద్య సిబ్బందికి సూచించారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. శస్త్ర చికిత్సతో గర్భిణీ స్త్రీలు ప్రసవాలు చేయించుకుంటే బాలింత అయిన తర్వాత సంభవించే అనారోగ్య సమస్యల గురించి వారికి అవగాహన

కల్పించవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిదే అని వారి బాధ్యతలను గుర్తు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకునేలా వారికి చైతన్య పరచాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగినేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. ఈనెల 14వ తేదీన నిర్వహించే ఆరోగ్య దినోత్సవం ను అనుసరించి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

బనగానపల్లెలో భవిష్యత్తుకు గ్యారెంటీ

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, జూన్ 9 (యదార్థవాది) బనగానపల్లె పట్టణంలోని స్థానిక టీడీపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో బడి మండలాల టీడీపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సంక్షేమ పథకాలను టీడీపి నాయకులు కార్యకర్తలు కలిసి ప్రజలోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, ఉగ్గసేనారెడ్డి, బత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి, గొంగటి పాంప్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, రఘురామిరెడ్డి, తోట అమర్నాథరెడ్డి, మల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, బాయికాటి భద్రన్న, కోటపాడు శివరామిరెడ్డి,మండ ప్రభుత్వ, మండ వెంకటేశ్వర్లు, నందాల ప్రసాద్, ఇదిక్యాల శివారెడ్డి, గోపాల్, గిరి, సురేష్ నాయుడు, ఎర్రగుడి

రాజగోపాల్, నరసింహారెడ్డి, అందేరాము,బెజ్జం భాస్కర్ రెడ్డి, వివేక్ రెడ్డి, వుల్లారెడ్డి, వెంకటరమణ నాయుక్, వెన్నపూస రామచంద్రారెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లె బాటలో.. ప్రభుత్వ ఉపాధ్యాయులు

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హన్మంతు నాయక్

తాండూరు, జూన్ 9 (యదార్థవాది): బడిబాట కార్యక్రమంలో భాగంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులైన హన్మంతు నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మండల పరిధిలోని కొర్రెనవ్ ఘని, మానన్నల్లి, కొర్రె వ్ తండా గ్రామం తదితర గ్రామాలలో వర్యటించి ఇంటింటికి సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులకు తమ పాఠశాలలో భర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అసభ్యవం కలిగిన ఉపాధ్యాయులతో విద్య, రెండు జతల ఏకరూప దుస్తులు పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి సువిశాలమైన మైదానం ఉందని వివరించడం జరిగిందని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం, నాణ్యమైన విద్యను అందించడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. పాఠశాల ప్రవారంలో భాగంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

సీఎం రాకతో.. నేతల ముందస్తు అరెస్టులు

పెద్దపల్లి, జూన్ 9 (యదార్థవాది): సీఎం కేసీఆర్ మంచిర్యాల పర్యటన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ పార్టీల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు అర్ధరాత్రి అయిన వారిలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య సర్పంచ్ ఎల్ సుజాత రమేష్ మీర్జంపేట ఎంపిటిసి జాగర్ల రెడ్డి మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునీర్ ఎమ్మార్వీఎస్ జిల్లా కోఆప్షన్ సభ్యులు రాజేందర్ ఎసిపీఫ్ నుసీఫ్ సిఐలియ నాయుకులు ఉన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

నేడు హయత్ నగర్ కోర్ట్ లో నేషనల్ మెగా లోక్ అదాలాత్

అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 9 (యదార్థవాది): నేడు(శనివారం) హయత్ నగర్ కోర్ట్ నందు నేషనల్ మెగా లోక్ -అదాలత్ (జాతీయ మెగా లోక్ అదాలత్) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించబడుతుంది. కాబట్టి ఎవరిమీద అయిన కానీ లేదా మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ (కాంప్రమైజ్) చేసుకునేందుకు అవకాశం వచ్చింది. యాక్సిడెంట్ కేసులు , కొట్టుకున్న కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన భార్య భర్తల కేసులు చెక్ బౌన్స్ కేసులు పేకాట కేసులు, ఈ-పెట్టి కేసులు, మరియు లాక్‌డౌన్ కేసులు ఈ లోక్‌దాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు అని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస స్టేషన్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ తెలిపారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని గౌరవ హయత్ నగర్ కోర్ట్ కు రావాలని అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు తెలిపారు.ఈగ సమాచారం కోసం అబ్దుల్లాపూర్ మెట్ పోలీసుల శ్రీనివాస్ రెడ్డి-8712579249, సతీష్-9866997023 లను సంప్రదించగలరు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో శుక్రవారం తెలంగాణ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్లు, పార్టీ డైనమెంట్ తెల్ల శ్రీధర్, నాయకులు చేతుల మీదగా నాగారం లోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

-నాగారం, జూన్ 9 (యదార్థవాది)

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.